www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
epaper.aakshitha.com
బుధవారం 14, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 197 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily



AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321


## ధర్మ సంస్థాపన కోసం
# ఆయుధం పట్టాల్సిందే





- అది మన సంప్రదాయం..విధానం కూడా
- వీర సైనికుల అందరికీ సెల్యూట్
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సింధూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోదీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని

ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపం చమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు.

2లో



## ఆపరేషన్ సింధూర్‌తో భారీగా నష్టం

- మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్
- 11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి

పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## కాశ్మీర్ విషయంలో భారత్ విధానం యధాతథం

- కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అంగీకరించబోం
- పివోకెను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానం
- విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్

వార్త 2లో






## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

వార్త 4లో



## కుటుంబ సమేతంగా సిఎంను కలిసిన
# సమాచార కమిషనర్లు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు మర్యాద పూర్వకంగా కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.



# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

## రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి

వార్త 2లో





వివరాలు 2లో..

## నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

కేసీఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా

కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా

పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీష్

# కాశ్మీర్ విషయంలో భారత్ విధానం యధాతథం

**కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అంగీకరించబోం**

**పివోకెను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానం**

**విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆపరేషన్ సింధూర్‌పై భారత విదేశాంగ శాఖ మంగళవారం కీలక ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ విషయంలో భారత్ విధానంలో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఖాళీ చేయించాలన్నదే భారత్ విధానమని భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ కుండబద్దలు కొట్టారు. కశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం అవసరం లేదని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక విధానంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తోందని రణ్‌ధీర్ జైస్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణపై డీజీఎంవోల సమావేశంలో చర్చించామని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. మే 10వ తేదీన పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ నుంచి ఫోన్ వచ్చిందని చెప్పారు. ఆ క్రమంలో ఈ భేటీలో కాల్పుల విరమణపై నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదత పాకిస్థాన్ నుంచే వచ్చిందన్నారు. జమ్మూ కాశ్మీర్ విషయంలో ఎలాంటి మార్పులు లేవని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతోన్న సమయంలో భారత్, అమెరికా నాయకులు మాట్లాడారని గుర్తు చేశారు. అయితే ఇందులో వాణిజ్యపరమైన అంశాలపై చర్చ జరగలేదని చెప్పారు. ఇక సింధూ నది జలాల ఒప్పందంపై సస్పెన్షన్ కొనసాగుతుందన్నారు. కాశ్మీర్‌పై తమ విధానం మారలేదని తెలిపారు. కాశ్మీర్ అంశంపై ద్వైపాక్షింగా చర్చిస్తామని పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పైనే చర్చలు ఉంటాయని ఆయన వివరించారు. టిఆర్ఎఫ్ లష్కరితోయోబా అనుబంధ సంస్థ అని తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా నిషేధం విధించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని వదిలివేయడం అనేది మిగిలి ఉన్న విషయమని రణధీర్ జైస్వాల్ తెలిపారు.

# నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

**కేసీఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా**

**కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా**

**పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీష్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు- సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్ మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ- ఇచ్చారు.

# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

**రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి**

**భద్రాద్రి కొతగూడెం, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ- ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు- ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.





# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

**అది మన సంప్రదాయం..విధానం కూడా**

**వీర సైనికుల అందరికీ సెల్యూట్**

**ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సింధూర్ నినాదం**

**యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు**

**ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోదీ**

**సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని**

**చండీఘడ్, అక్షిత ప్రతినిధి :**





ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు



గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపూర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపూర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో



చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపూర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# ఆపరేషన్ సింధూర్‌తో భారీగా నష్టం

**మెల్లగా వాస్తవాలు అంగీకరిస్తున్న పాక్**

**11మంది సైనికులు చనిపోయారన ఆర్మీ వెల్లడి**

**ఇస్లమాబాద్, అక్షిత ప్రతినిధి :**

పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ అఫ్రిదితో పాటు- పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు- అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు- చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు- అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫికీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35-40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు- భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.



# ఉన్నతాధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్ లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో తన అధికారిక కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి కొండా సురేఖ.రాష్టవ్యాప్తంగా ఉన్న అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు పరికరాలు అందుబాటులో ఉన్నాయా, ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలున్నాయి.వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని అడిగారు.వాటికి సంబదించిన వివరాలు మంత్రికి వివరించిన వైల్డ్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు.వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి వివరించిన అధికారులు.నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు



తీసుకువస్తున్నట్టు వివరించారు.నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నరు.వన్యప్రాణులకు నీటి విషయంలో, ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని అధికారులకు మంత్రి సురేఖ ఆదేశం.ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు, పండ్లను(దోసకాయ, పుచ్చకాయ వంటి) వాటికి ఆహారం అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు సమావేశంలో పీసీసీఎఫ్(హెఓఎఫ్ఎఫ్ డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్డ్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర ఆలయ ధ్వజస్తంభ నిర్మాణానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిది:-**

తిరుమలగిరి మండలం గుండెపూరి గ్రామంలో శ్రీ పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కు అందజేస్తున్న గుండెపూరి నాయకులు ధ్వజస్తంభ ప్రతిష్టాపన నిర్మాణ మహోత్సవానికి తనవంతుగా 25000 వేల రూపాయలు అందజేశారు. గత ప్రభుత్వంలో ఎండోమెంట్ నుండి 50 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించుట కొరకు కృషి చేశారు ఈనెల మే 21 నుండి 23 తేదీలలో ఆలయ ప్రారంభోత్సవం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రామరాజు శరత్ బాబు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్, %ూాజూ% వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మేడిద శ్రీను,మాజీ సర్పంచ్ కొమ్ము బిక్షం, పాలకుర్తి ఉపేందర్,మాజీ ఉపసర్పంచ్ పెరమండ్ల జానీ, కొమ్ము ఎల్లయ్య, ఆవిరబోయిన సైదులు, బలిక నాగేష్, గుండెబోయిన మహేష్, పాలకుర్తి శ్రీనివాస్, జేరుపోతుల కిషోర్ పాల్గొన్నారు.

# ఖమ్మం నగరం లో టిడిపి పార్టీ టౌన్ కమిటీల ఏర్పాటుకు సమావేశాలు

**-ఖమ్మం నియోజకవర్గంలో టిడిపి పార్టీని బలోపేతం చేయాలి**

**-ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం 3 టౌన్ వన్ టౌన్ డివిజన్ల సమావేశం త్రీ టౌన్ ఏరియా గుమస్తాల సంఘం భవనంలో నియోజకవర్గ ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నియోజకవర్గ పరిశీలకులు కాపా కృష్ణమోహన్ ఖమ్మం పార్లమెంట్ హడాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ హాజరయ్యి ఆయా ప్రాంతాల డివిజన్ కమిటీల కోసం ప్రపోజల్స్ తీసుకోవడం జరిగింది.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికలు లక్ష్యంగా చేసుకొని డివిజన్లో మంచి కమిటీలు వేసుకొని నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఖమ్మం నియోజకవర్గం లో పార్టీ బలంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా సీతయ్య మందడపు సుధాకర్ గుండెపిన్ని నాగేశ్వరావు నాగండ్ల మురళి ప్యారిస్ వెంకన్న బాతరాజు కనకయ్య తాళ్లూరి శ్రీనివాస్ గుడిపూడి నాగేశ్వరావు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటీవలే మతమార్పిళ్లను నిరోదించాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీమ్ కోర్టు తీర్పుపై హర్షం.. బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

మంగళవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్, లోబేతెస్థమినిస్ట్రీస్ క్యాంపస్ నందు తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగినవిలేకరులసమావేశంలో మాట్లాడుతూ ఇటీవలే ఏప్రిల్ 8 న న్యూడిల్లీ భారదేశంలో 18 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు నని సుప్రీమ్ కోర్టుపేర్కొందని ,మతమార్పిళ్లనునిరోదించాలన్న పిటిషన్ కొట్టివేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్టు తీర్పు ఇవ్వడమం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు, రాజ్యాంగం తోనే దేశం అభివృద్ధిచెంద్దుదని, భారతదేశంలో పౌరులందరికీమతస్వాతంత్ర్యపు హక్కును, అధికరణలు ఆర్టికల్స్ 25, 26, 27,28లప్రకారంఇవ్వబడిందనీ. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం సెక్యులరిజం సూత్రాలను స్థాపించు టకు ఉద్దేశించినవి.భారత రాజ్యాంగం ప్రకారం , భారత దేశంలోని అన్ని మతాలు సమానమే, ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్యతను కలిగి లేదనీ. ప్రతి పౌరుడుతన ఇష్టానుసారం మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పింపబడ్డాడు అనీ, పౌరులు తమమతాలగూర్చి ఉపన్యసించ వచ్చు,అవలంబించవచ్చు,మతవ్యాప్తికొరకుపాటుపడవచ్చుననీ 25 వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన



మతాన్ని స్వీకరించవచ్చు అనీ సుప్రీమ్ కోర్టు తీర్పు తేల్చి మరొకసారి చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమం లో సువార్త చర్చి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్, బిషప్ డా ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పాస్టర్ రాజు ఉటుకూరి, రెవ డా పంది మార్క్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కె. లాజర్, యం. రూబెన్, పి. వి. బోయాజ్, డికెన్ ఫాదర్ శ్యాగ యాకోబు, ప్రేమ్ సాగర్, కొమ్ము హోసన్నా, బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది**

**-దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలి**

**-ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మొదటి విడతలో మే 13 నుంచి మే 17 వరకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై హార్వెస్ట్ పాఠశాల వద్ద 453 గణితం సోషల్ 436 ఇంగ్లీష్ 326 మంది టీచర్లకు 168 మండల స్థాయి రిసోర్స్ పర్సన్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఐఆర్పీలు 62 మందికి శిక్షణ అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు.టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని నిరుపేద రైతులు కూలీలు బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు.భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. విద్య ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న అసమానతలను తగ్గించే అవకాశం ఉందని విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని తన చిన్నతనంలో కూడా 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి అనే టీచర్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే తాను నేడు ఐఏఎస్ అధికారి స్థాయికి ఎదగడం జరిగిందని అన్నారు. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం ద్వారా మన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచంలో సులభతరంగా ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని ప్రపంచ స్థాయి అవకాశాలు మన విద్యార్థులకు చేరువ అవుతాయని అన్నారు. గత సంవత్సరం 34 పాఠశాలల్లో ఉన్న 3 నెలల సమయంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని ఐవిపి ప్యానల్స్ అందుబాటులో ఉన్న 100 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.పిల్లలకు ఆంగ్లం నేర్పిస్తున్న అంశంపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలని పిల్లలకు మంచి కంటెంట్ అందాలని అవసరమైన పరికరాలు స్పీకర్లు సమకూర్చుకోవాలని ప్రతి రోజూ అరగంట సమయం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పిల్లలకు జరగాలని అన్నారు. భవిత సెంటర్ వద్ద అవసరమైన పరికరాలను అందుబాటులో పెడుతున్నామని దివ్యాంగులకు అనుకూల ంగా టాయిలెట్స్ ఏర్పాటు చేశామని రవాణా ఇబ్బందులు ఉన్న 20 భవిత సెంటర్ల వద్ద విద్యార్థుల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యేందుకు అవసరమైన పరికరాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.దివ్యాంగులు స్వతంత్రంగా సమాజంలో బ్రతికేలా వారిలో ధైర్యం నింపే విధంగా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలని అన్నారు. దివ్యాంగులు తమ శక్తిని తెలుసుకునేలా ప్రోత్సహించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని నిరుత్సాహపరిచేలా ప్రవర్తించవద్దని అన్నారు. ప్రేమతో దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ వారికి శిక్షణ అందించే ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని విద్య బోధన మెరుగు పరిచేందుకు అవసరమైన మౌళిక వస్తువుల కల్పన ఇన్ఫ్రా సృష్టికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ సిఎంఓ రాజశేఖర్ ఏఎంఓ రవి కుమార్ ఎంఐఎస్ రామకృష్ణ హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవి మారుతి ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి ఉన్నత స్థానం పొందేలా బోధన చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

మంగళవారంస్వామినారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ నందు క్వాలిటీ ఎడ్యుకేషన్ పై ఉపాధ్యాయులక జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా కలెక్టర్, మాట్లాడు తూప్ర తిఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేసి ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థానం చేరుకునేలా చూడాలని, సమాజంలోని అసమా నతలు తొలగాలంటే విద్యముఖ్యపాత్రపోషిస్తుందని, అట్టి విద్యను అందించే ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత ఉందని కలెక్టర్ తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక బోధనపై ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. విద్యా సంవత్సరానికి గాను ప్రత్యేక ప్రణాళికలు రచించి ఆగస్టు 15లోగా ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి మండల రిసోర్స్ పర్సన్స్, ఆంగ్లము, గణితము, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన





పాఠశాలల సహెూఉపాధ్యాయులు, కోదాడ,తుంగ తుర్తిని యోజకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ అధికారిఅశోక్,కోఆర్డినేటర్లుజనార్ధన్,పూలమ్మ, స్వామి నారాయణ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఆర్ పి రాంబాబు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్ ప్రయాణం చేస్తున్న చిత్రాలు

**అక్షిత జిల్లా ఫోటోగ్రాఫర్**





# హెచ్ఐవి, ఎయిడ్స్ పై సమీక్ష నిర్వహించిన డీ,ఎం,హెచ్,ఓ డా, సాంభశివరావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో డీ,ఎం,హెచ్,ఓ డా, సాంభశివరావు ఆధ్వర్యం లో ఎయిడ్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్నవారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లా హెచ్ఐవి,ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లా లోని ఐ సి టి సి, పి పి టి సి ,ఎఆర్టి, డిఎస్ఆర్సి, ద్వారా గత సంవత్సరం లో చేసిన



హెచ్ఐవి పరీక్షలు కనుగొనబడ్డ హెచ్ఐవి పాజిటివ్ కేసులు యొక్క అంశాలను చర్చించి 114 శాతం సాధించిన వరంగల్ జిల్లా కౌన్సిలర్స్, స్వచ్ఛంద సంస్థలను అభినందనలు తెలిపారు.ఈ సమావేశం లో వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా,ఆచార్య,డా. హిమబిందు, డా. సూర్య ప్రకాష్, స్వప్న మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# పశ్చిమ ఆఫ్రికాలో సామ్రాజ్యవాదం

## సంపాదకీయం...

**గతంలో ఫ్రాన్స్ దేశానికి వలసలుగా ఉండిన ఆఫ్రికా దేశాలు ఇప్పటికి కూడా పూర్తిగా వలస పెత్తనం నుండి బైట పడలేదు. తనకు వలసలుగా ఉండిన దేశాలకు స్వాతంత్ర్యం ప్రకటించినప్పటికీ, ఆ యా దేశాలలో ఉన్న తన ఆస్తుల రక్షణ నిమిత్తం అక్కడ ఫ్రెంచి సైన్యాలను మోహరించాలని ఫ్రాన్స్ పట్టుబట్టింది. అందుకు ఆ దేశాల ప్రభుత్వాలు అంగీకరించాయి కూడా. దాంతో ఆ దేశాలలోని అంతర్గత రాజకీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోడానికి ఫ్రాన్స్‌కు అమితమైన అవకాశం దొరికింది. దాంతోబాటు, ఈ దేశాలన్నీ సి.ఎఫ్.ఎ ఫ్రాంక్ (సెంట్రల్ ఆఫ్రికన్ ఫ్రాంక్)ను ఉమ్మడి కరెన్సీగా అంగీకరించాయి. ఈ సి.ఎఫ్.ఎ ఫ్రాంక్ ఫ్రెంచి కరెన్సీ అయిన ఫ్రాంక్ తో స్థిరమైన మారకపు రేటును కలిగివుంటుంది. ఈ స్థిరమైన మారకపు రేటును కొనసాగించాలంటే ఆ దేశాల ద్రవ్య విధానాన్ని ఫ్రెంచి సెంట్రల్ బ్యాంక్ కంట్రోల్‌లో ఉంచడానికి అంగీకరించాలి.**



ద్రవ్య విధానాన్ని ఆర్థిక విధానం నుండి వేరు చేయడం సాధ్యం కాదు. అంటే ఆచరణలో ఆ దేశాల ఆర్థిక విధానాలను చాలా మేరకు ఫ్రాన్స్ నిర్దేశిస్తూ వుంటుంది. ఫ్రాన్స్ యూరోపియన్ యూనియన్ ఆర్థిక వ్యవస్థతో కలిసిపోయినప్పుడు కూడా ఈ ఆఫ్రికన్ దేశాలపై ఫ్రాన్స్ నియంత్రణ కొనసాగుతూనే వుంది. అందుచేత ఈ పూర్వపు ఫ్రెంచి వలసలైన ఆఫ్రికన్ దేశాల స్వతంత్రం చాలా పరిమితులకు లోబడి నడుస్తోంది. ఒకవేళ ఏ దేశంలోనైనా విప్లవకారులు అధికారంలోకి వచ్చి ఈ ఫ్రెంచి చట్రాన్నుంచి విడగొట్టుకోడానికి ప్రయత్నిస్తే. ఆ దేశం మీద ఫ్రాన్స్ పలు రూపాలలో నయా ఉదారవాద ఆంక్షలను విధించి ముందడుగు పడకుండా నిరోధిస్తుంది. ఇందుకు అమెరికా మద్దతు ఎప్పుడూ ఉండనే వుంది. బుర్కినా ఫాసో లో థామస్ సంకారా అనే విప్లవకారుడు అధికారంలోకి వచ్చినప్పుడు అతడు తన దేశం నుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని ఆదేశించాడు. అప్పుడు అతడిని స్వంత పార్టీకి చెందిన వ్యక్తులే కుట్రపూరితంగా హత్య చేశారు. ఈ కుట్ర వెనుక ఫ్రెంచి సైనిక దళాల పాత్ర, ఫ్రెంచి ప్రభుత్వ మద్దతు ఉన్నాయని వేరే చెప్పనక్కరలేదు. అయితే నయా వలస ఆధిపత్యాన్ని ఎదిరిస్తూ ఈ దేశాలలో పోరాటాలు కొనసాగుతూనే వచ్చాయి. అటువంటి ప్రతిఘటన తరచూ సైనిక దళాలలోకి రిక్రూట్ చేయబడ్డ స్థానిక సాయుధ దళాల నుండి వచ్చింది. పి.ఎం.ఎస్.ఆర్ (పేట్రియాటిక్ మూవ్‌మెంట్ ఫర్ సేఫ్‌గార్డ్ అండ్ రెస్టొరేషన్) అనే సంస్థ 2022లో బుర్కినా ఫాసో లో ఏర్పడింది. దీనికి కెప్టెన్ ఇబ్రహిం ట్రావ్‌రె నాయకుడు. ఇతడు 2022 సెప్టెంబర్ 30న దేశంలో అధికారానికి వచ్చాడు. ఆ వెంటనే ఫ్రెంచి సైన్యాలను దేశం నుండి ఖాళీ చేయమని ఆదేశించాడు. ఖాళీ చేయించడంలో కృతకృత్యుడయాడు కూడా. తన దేశం చిక్కుకు పోయిన సి.ఎఫ్.ఎ ఫ్రాంక్ ఏర్పాటు వల నుంచి బైటకు తెచ్చి ఆ ఏర్పాటుకు ముగింపు పలికాడు. తమ పొరుగు దేశాలైన మాలి, నైగర్ లలో ఉన్న ప్రభుత్వాలు కూడా వలసాధిపత్యం నుంచి పూర్తి స్థాయి విముక్తి కోరుకుంటున్నందున వాటితో కలిసి అసోసియేషన్ ఆఫ్ సాహెల్ స్టేట్స్ (ఎ.ఇ.ఎస్)ను ఏర్పాటు చేశాడు. ఆ ఉమ్మడి ఒత్తిడికి ఆ రెండు దేశాల నుండి కూడా ఫ్రెంచి, అమెరికన్ సైన్యాలు వైదొలగక తప్పలేదు. వాటితోబాటు నైగర్‌లో ఏర్పాటు చేసిన పెంటగాన్ డ్రోన్ కేంద్రాన్ని కూడా మూత వేయవలసి వచ్చింది. ఆ ప్రాంతం యావత్తూ ఖనిజ సంపదతో కూడి వుంది. అటువంటి చోట ఈ ఎ.ఇ.ఎస్ ఏర్పడి స్వతంత్రతను స్థిరపరచుకునేందుకు పూనుకోవడం సామ్రాజ్యవాదానికి కాల్లో ముల్లు మాదిరిగా ఉంది. ఈ ఖనిజ సంపదలో బంగారం ఒక ముఖ్యమైన వనరు. ఆఫ్రికాలోకెల్లా అత్యధికంగా బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్న దేశం బుర్కినా ఫాసో. 2024లో ఆ దేశం 57 టన్నుల బంగారాన్ని ఉత్పత్తి చేసింది. కాని ఆ దేశ ప్రజలకు ఆ బంగారం వలన ఎటువంటి ప్రయోజనమూ దక్కలేదు. అక్కడి బంగారపు గనులు విదేశీ కంపెనీల పెత్తనంలో ఉండడమే దానికి కారణం. ఆ బంగారం ఉత్పత్తి నుంచి వచ్చే ఆదాయం దాదాపుగా ఆ విదేశీ కంపెనీలకే చెందుతుంది. అక్కడ ఉన్న పేట్రియాటిక్ ప్రభుత్వం 2024లో ఎస్.ఒ.పి.ఎ.ఎం.ఐ.బి అనే ఒక ప్రభుత్వ రంగ సంస్థను ఏర్పాటు చేసింది. బంగారపు ఖనిజాన్ని వెలికి తీసే ప్రైవేటు విదేశీ కంపెనీలను క్రమంగా స్వాధీనపరుచుకోడానికి దీనిని ఏర్పాటు చేశారు. తద్వారా వచ్చే ఆదాయంలో అధిక భాగాన్ని బుర్కినాబె ప్రజలకు విద్య, వైద్యం అందించడానికి ఖర్చు చేశారు. ఈ మధ్య డాలర్ భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడం, తమ సంపదను ఇన్నాళ్ళూ డాలర్ల రూపంలో దాచుకున్నవాళ్ళు ఇప్పుడు బంగారం రూపంలో దాచుకోడానికి సిద్ధమౌతూవుండడంతో బంగారం ధర పెరుగుతోంది. ఈ పరిస్థితిని బుర్కినా ఫాసో ప్రభుత్వం తనకు అనుకూలంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నిస్తోంది. అక్కడి నుంచి ఫ్రెంచి సైన్యాలను వెళ్ళగొట్టిన అనంతరం ఆ దేశం మీద సామ్రాజ్యవాదులు విధించిన ఆంక్షల ప్రభావాన్ని తగ్గించడానికి కూడా ఉపయోగపడుతోంది. ఇక్కడితో అయిపోలేదు. ట్రావ్‌రె ప్రభుత్వం తన దేశంలో ఒక బంగారం శుద్ధి చేసే కర్మాగారాన్ని కూడా స్థాపించింది. తద్వారా బంగారు ఆభరణాల, వస్తువుల తయారీని కూడా నియంత్రించగలుగుతోంది. అంతేగాక వ్యవసాయోత్పత్తులను కూడా ప్రాసెస్ చేసే పరిశ్రమలను స్థాపించింది. మరోవైపు దేశం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు సాగుతోంది. ఈ చర్యలన్నీ అమెరికా ఆగ్రహానికి కారణం కావడం ఊహించలేనిదేమీ కాదు. అమెరికా కు చెందిన ఆఫ్రికా కమాండ్ (ఆఫ్రికామ్) చీఫ్ అయిన జనరల్ మైకేల్ లాంగ్‌లే అమెరికన్ సెనేట్ కమిటీ ముందు వాంగ్మూలమిస్తూ ఇబ్రహీం ట్రావ్‌రె బంగారం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని తమ స్వంతానికి, స్వంత భద్రతను మరింత పటిష్టం చేసుకోడానికి దారి మళ్ళిస్తున్నాడని విషపూరితంగా ఆరోపించాడు. ఈ వ్యాఖ్యానాలను మీడియా విస్తృతంగా ప్రచారం చేసింది. అయితే యావత్తు ఆఫ్రికాలోని ప్రజానీకం లాంగ్‌లే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బహుశా లాంగ్‌లే ఈ విధంగా వ్యాఖ్యానం చేయడం వెనుక అసలు లక్ష్యం ట్రావ్‌రేను పదవీచ్యుతుడిని చేయడానికి పన్నిన కుట్రను సమర్థించుకోవడమే అయివుండొచ్చు. లాంగ్‌లే ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే ఏప్రిల్ 16న ఒక కుట్ర ప్రయత్నం జరిగింది. పశ్చిమ దేశాల మీడియాలో ఊరూ పేరూ లేకుండా పలు రాతలు వెలువడ్డాయి. అవన్నీ ట్రావ్‌రె ప్రభుత్వం నియంతృత్వ ప్రభుత్వం అని, బుర్కినా ఫాసోలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని అవాస్తవాలతో నిండివున్నాయి. అయితే, ఆ కుట్ర భగం అయింది. కుట్రదారులు అరెస్టయ్యారు. అందుచేత సంకారా కు పట్టిన గతి ట్రావ్‌రేకు పట్టలేదు. ఒక ఆఫ్రికన్ ప్రభుత్వం వలసవాదుల ఉచ్చు నుండి బైట పడడానికి ప్రయత్నించినప్పుడు అందుకు పూనుకున్న ప్రభుత్వాన్ని అన్నది ఊహించలేని విషయం ఏమీ కాదు.

# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

### గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు

### లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.












www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# విరాట్ ప్లేస్ కోసం పలువురు పోటీ!?

**అక్షిత ప్రతినిధి :**

భారత మాజీ కెప్టెన్ ?స్టార్ బ్యాటర్? విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడం వల్ల భారత జట్టులో నాలుగో స్థానం ఖాళీ అయ్యింది. టీమ్ఇండియా జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో ఇంగ్లాండ్?తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్?ల సిరీస్ ఆడనుంది. అయితే విరాట్ టెస్టుల్లోంచి తప్పుకోవడం వల్ల టీమ్ఇండియా కఠిన సవాళ్లు ఎదుర్కోనుంది. టెస్టుల్లో కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ప్లేయర్? ఎవరా అని సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. గతేడాది నుంచి కరుణ్ నాయర్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. 2024-25 రంజీలో 16 ఇన్నింగ్స్‌లలో 863 పరుగులు చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ రంజీలో విదర్భ తరపున ఆడిన కరుణ్ 4 సెంచరీలు 2 హాఫ్ సెంచరీలు చేశాడు. నాయర్ మిడిలార్డర్‌లో రాణించాడు. 9 సంవత్సరాల క్రితం ఇంగ్లాండ్‌పైనే టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ చేశాడు. కోహ్లీ టెస్ట్‌ల నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత భారత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం నాయర్‌కే ఎక్కువగా ఉంది. దేశవాళీ క్రికెట్‌లో స్థిరమైన ప్రదర్శన కనబర్చిన అతన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది.సాయి సుదర్శన్ వచ్చే నెలలో జరిగే ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. అతడు తన బ్యాటింగ్‌తో ఐపీఎల్ 2025లో అదరగొడుతున్నాడు. గత రంజీ ట్రోఫీ సీజన్‌లో అతను కేవలం 4 ఇన్నింగ్స్‌లలో 304 పరుగులు చేశాడు. అందులోనూ ఒక డబుల్ సెంచరీ ఉంది. దేశవాళీ క్రికెట్?లోనే కాకుండా ఇంగ్లాడ్?లో కౌంటీ క్రికెట్‌లో సర్రే టీమ్ తరపున ఆడిన అనుభవం కూడా అతనికి ఉంది. కనుక సుదర్శన్ టెస్ట్ జట్టులోకి వచ్చే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. అతనికి అవకాశం వస్తే, అతను మిడిలార్డర్‌లో చోటు దక్కవచ్చు.భారత స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ వన్డేలు, ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అతను టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. దేశవాళీ క్రికెట్‌లో అతను గెలిచిన ట్రోఫీలను పరిశీలిస్తే, అతడు తదుపరి కెప్టెన్ అయ్యే రేసులో కూడా ఉన్నాడని అర్థమౌతుంది. అయ్యర్ ఐపీఎల్? 2025లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్?గా ఉండి టీమ్?ను ముందుండి నడిపించాడు. అయ్యర్ ఇప్పటివరకు 14 టెస్టులు ఆడి 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు, అందులో 1 సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత జాతీయ టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగానే ఉంది.వ తెలుగు తేజం, టీమ్?ఇండియా బ్యాటర్ నితీశ్ కుమార్ రెడ్డి 2024లో ఆస్ట్రేలియా తో జరిగిన టెస్టు సిరీస్?లో అరంగేట్రం చేశాడు. తొలి మూడు టెస్టుల్లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న ఈ యంగ్ బ్యాటర్, బాక్సింగ్ డే టెస్టులో సెంచరీతో(114) అందరి దృష్టినీ అకర్షించాడు. నితీశ్ టీ20ల్లోనూ మంచి ప్రదర్శనే కనబరుస్తున్నాడు . ఫార్మాట్లకు తగ్గట్టుగా ఆడుతూ భారత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకుంటున్నాడు. బ్యాటింగ్?లోనే కాకుండా బౌలింగ్?లోనూ ప్రతిభ కనబరచడం వల్ల భారత్ టెస్ట్ జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.



## క్రికెట్ ఫ్యాన్స్‌కు బీసీసీఐ గుడ్‌న్యూస్

### మే 17న ఐపీఎల్ తిరిగి ప్రారంభం

**అక్షిత ప్రతినిధి :**

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ క్రికెట్ ప్రేమికులకు శుభవార్త చెప్పింది. ఐపీఎల్ 2025 పునఃప్రారంభ తేదీని ప్రకటించింది. ఐపీఎల్ 2025 మే 17న తిరిగి ప్రారంభమవుతుంది. ఇటీవల భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ ఈ లీగ్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం తెలిసిందే. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రకటన అనంతరం ఉద్రిక్తతలు తగ్గడంతో లీగ్ కంటిన్యూ చేయాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. "భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఐపీఎల్ మ్యాచ్‌ల పునఃప్రారంభాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం, భద్రతా సంస్థలతో సంప్రదింపుల తరువాత సీజన్ మిగిలిన మ్యాచ్‌లు కొనసాగించాలని నిర్ణయించింది. మే 17వ తేదీన రీస్టార్ట్ కానుండగా, జూన్ 3, 2025 న జరిగే ఫైనల్‌తో ఐపీఎల్ ముగియనుంది.కేవలం 6 వేదికలలో మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి. బీసీసీఐ సవరించిన ఐపీఎల్ షెడ్యూల్‌లో రెండు డబుల్ హెడర్లు ఉన్నాయి, అవి రెండు ఆదివారాల్లో జరుగుతాయి. ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సంబంధించిన వేదిక వివరాలను తరువాత ప్రకటిస్తాం" అని అధికారిక ప్రకటనలో పేర్కొంది. భారతదేశ సాయుధ దళాల ధైర్యసాహసాలకు బీసీసీఐ మరోసారి సెల్యూట్ చేసింది. దేశం కోసం వారు చేసే పోరాటం ప్రజలను ప్రశాంతంగా ఉంచుతుంది. దేశంలో అంతా సజావుగా ఉండటానికి వారి కృషి కారణం. భారత బలగాల చర్యలతోనే బీసీసీఐ మిగిలిన ఐపీఎల్ లీగ్ పూర్తి చేయనుంది. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నడుచుకుంటుందని మరోసారి బోర్డు స్పష్టం చేసింది. ఇప్పటివరకు 2025లో, 3 జట్లు ప్లేఆఫ్ పోటీ రేసు నుంచి నిష్క్రమించాయి. 5 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్ నుంచి తప్పుకున్న మొదటి జట్టుగా మారింది, మాజీ ఛాంపియన్స్ రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు కూడా ప్లే ఆఫ్ రేసు నుంచి తప్పుకున్నాయి. ప్రస్తుత ఛాంపియన్లు కోల్‌కతా నైట్ రైడర్స్ తమ చివరి మ్యాచ్‌లో చెన్నైచేతిలో ఓటమిని చవిచూశారు. దాంతో వారి ప్లే ఆఫ్ అవకాశాలు మరింత క్లిష్టతరం అయ్యాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 3 స్థానాల్లో ఉన్నాయి. వరుస విజయాలు సాధిస్తున్న ముంబై కూడా ప్లే ఆఫ్ రేసులో బెర్త్ కోసం చూస్తోంది.

# అమెరికా-చైనా మధ్య ట్రేడ్ డీల్..

## 90 రోజుల పాటు సుంకాలు తగ్గించేందుకు అంగీకారం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. ఇరుదేశాలు సుంకాలను భారీగా తగ్గించేందుకు సోమవారం ఓ అంగీకారానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా దిగుమతులపై చైనా సుంకాలను 125 నుంచి 10 శాతానికి తగ్గించింది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా సుంకాలను 145 నుంచి 30 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు 90 రోజులు మాత్రమే అమల్లో ఉండేలా ఇరు దేశాలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి.

### అమెరికా-చైనా మధ్య టారిఫ్ వార్

అమెరికా, చైనా మధ్య గత కొన్ని రోజులుగా వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. డ్రాగన్‌పై అధ్యక్షుడు ట్రంప్ ( సుంకాల మోత మోగించారు. రెండో సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ అన్ని దేశాలపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై 145 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రకటించారు.గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది (%జస్త్రఅఖ్ఘతీఅటటం%). దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి.అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. టక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. ఇక చైనా సైతం అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. తాజాగా రెండు దేశాలు సుంకాలు తగ్గించేందుకు అంగీకారం కుదుర్చుకున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

### శాంతించిన బంగారం.. రూ.3,400 తగ్గిన తులం ధర

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రికార్డుస్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు ఎట్టకేలకు శాంతించాయి. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతోపాటు అమెరికా-చైనా దేశాల మధ్య ప్రతీకార సుంకాల విధింపు వాయిదా పడటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీ మార్కెట్లకు తరలించడంతో భారీ స్థాయిలో ధరలు దిగొచ్చాయి.దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర రూ.3,400 తగ్గి రూ.96,500కి దిగొచ్చినట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం కూడా ఇంతే స్థాయిలో తగ్గి రూ.96,100కి చేరుకున్నది. గడిచిన పది నెలల్లో ఒకేరోజు ఇంతటి స్థాయిలో తగ్గుముఖం పట్టడం ఇదే తొలిసారి. జూలై 23, 2024న బంగారం ధర రూ.3,350 తగ్గిన విషయం తెలిసిందే. శనివారం గోల్డ్ ధర రూ.99,950 స్థాయిలో ఉన్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం ధర రూ.1,800 తగ్గి రూ.96,880కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.1,650 తగ్గి రూ.88,800గా నమోదైంది.

**వెండిది కూడా అదేదారి..**

బంగారంతోపాటు వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.200 తగ్గి రూ.99,700కి దిగొచ్చింది. అలాగే హైదరాబాద్‌లో కిలో వెండి రూ.2,000 తగ్గి రూ.1,09,00గా నమోదైంది. ప్రతీకార సుంకాల విధింపుపై అమెరికా-చైనా దేశాల మధ్య గత వారం రోజులుగా జరుగుతున్న చర్చలు ఎట్టకేలకు కొలిక్కివచ్చాయి.చైనా ఉత్పత్తులపై అమెరికా సుంకాన్ని 145 శాతం నుంచి 30 శాతానికి తగ్గించడానికి ఒప్పుకోవడంతోపాటు, చైనా కూడా అంగీకరించింది.

## క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం

### గరిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరిక సత్యనారాయణ



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదదతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిక సత్యనారాయణ అన్నారు. మంగళవారం నాడు గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని లోతుకుంట సమీపంలో గల క్రికెట్ మైదానంలో గరిక లక్ష్మమ్మ బచ్చయ్య మరియు వారి కుమారుడు గరిక యాదగిరి ల స్మారకార్థం గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం కలుగుతుందన్నారు. అలాగే ఈ క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం పెరిగి క్రీడా నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరు గవుతాయని సూ చించారు. ఆటల పోటీలు అంటేనే ఒకరు గెలుపు, ఒకరు ఓటమి అని, ఎవరూ కూడా వ్యక్తిగతంగా తీసుకొని గొడవలు పడకుండా ఫ్రెండ్లీగా మంచి వాతావరణం కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నాజర్,బొడ్డు సురేందర్ రావు, ఎండి జమీరుద్దీన్, కోట సుధాకర్,వ్యాయామ ఉపాద్యాయుడు పెద్ద బోయిన మణి,వనం చంద్రశేఖర్, కొమ్ము రామస్వామి,గోదాసు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బుర్రి రవీందర్, గొలుసుల ప్రసాద్,రవి,శివరంజన్,సాయి, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మీర్జా మజీద్ బేగ్ జింకల ప్రసాద్ ప్రవీణ్ ప్రకాష్ మరియు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

### భారత వాతావరణశాఖ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శుభవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు– దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పుకొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# బాలల సంరక్షణలో అలసత్వం తగదు

### దత్తతలను చట్టబద్ధంగానే చేపట్టాలి

### బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

బాలల పరిరక్షణ కార్యక్రమలలో బాలల సంరక్షణ కేంద్రాలు అలసత్యం వహిస్తే సహించేదిలేదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య మరియు మిషన్ శక్తి స్కీమ్ లపై ప్రాజెక్ట్ డైరెక్టర్ డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పిల్లల దత్తత లీగల్ గా జరగాలి. బాల్య వివాహాలు నిషేదించటంలో సంబంధిత అధికారులను భాగ్యస్వాములను చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించలని సూచించారు. లైంగిక బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రాస్తుల పిల్లలకు మిషన్ వాత్సల్య గైడెన్స్ ఆధారంగా ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. లైసెన్స్ అర్హత కలిగిన బాలల సంరక్షణ కేంద్రాలు మాత్రమే నడపాలని డీపీవో ను ఆదేశించారు. రిజిస్టర్లు, డాకుమెంటేషన్, రికార్డులు భద్రపర్చుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఐ సి పి, ఎస్ ఐ ఆర్, కేస్ స్టడీ రిపోర్టులు చేయాలని డీసీపీయు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ– ఛైర్పర్సన్ హాజరయ్యారు.

# పదవీవిరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా


### ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్

### తదుపరి ఎలాంటి పదవులు చేపట్టబోనన్న ఖన్నా

### నేడు సుప్రీం చీఫ్ జస్టిస్‌గా గవాయ్ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము






**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారం తో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకుపైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. దీంతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఈ క్రమంలో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ నేడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే. కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ వర్సిటీ భూములకు సంబంధించి కూడా ఆయన తీర్పును వెలువరించారు.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

### విద్యా సంవత్సరానికి ముందే ఏర్పాట్లు

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ– వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ– వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ హాస్టల్స్ సౌకర్యాలపై చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇక వారికి అందించే సరుకుల క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# మహాభారతంలో అర్జునుడిగా?

'పుష్ప' ఫ్రాంచైజీ తర్వాత అల్లు అర్జున్ ఇమేజ్ పూర్తిగా మారిపోయింది. బన్నీ విషయంలో దేశవ్యాప్తంగా ఉన్న లెజెండరీ యాక్టర్ల దృక్కోణంలో కూడా మార్పు వచ్చింది. జాతీయ ఉత్తమనటుడిగా ఎంపిక కావడం, లెజెండ్ అమితాబ్ సైతం బన్నీని పొగడటం ఇవ్వన్నీ కూడా అందుకు కారణాలు కావొచ్చు. దేశంలో వందలకోట్లతో నిర్మించే భారీ ప్రాజెక్టులన్నీ ఇప్పుడు బన్నీవైపు చూస్తున్నాయి. రీసెంట్‌గా అట్లీ సినిమా పనిమీద ముంబయ్ వెళ్లిన బన్నీనీ.. బాలీవుడ్ స్టార్ అమీర్‌ఖాన్ కలిశారు. ఇది పూర్తిగా ప్రొఫెనల్ మీటింగ్ అని తెలుస్తున్నది. అమీర్‌ఖాన్ తన 'మహాభారతం' ప్రాజెక్ట్ కోసమే అల్లు అర్జున్‌ని కలిశారని బీటౌన్ టాక్. ఇందులో శ్రీకృష్ణుడిగా తానే నటిస్తానని ఆమీర్‌ఖాన్ గతంలోనే ప్రకటించారు. ఈ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌లో అర్జునుడి పాత్రను బన్నీతో చేయించాలని అమీర్‌ఖాన్ భావిస్తున్నారట. అందుకే బన్నీని ఆయన కలిశారట. ఈ సినిమాను ఐదు భాగాలుగా తీయాలనేది అమీర్ డ్రీమ్. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తొలి భాగాన్ని సంజయ్‌లీలా బన్సాలీ దర్శకత్వం వహిస్తారట. ఈ మధ్యకాలంలో సంజయ్ కూడా ఒకట్రెండుసార్లు ముంబయ్‌లో బన్నీని కలిశారు. దీంతో 'మహాభారత్' ప్రాజెక్ట్ కోసమే ఈ మీటింగులని తెలుస్తున్నది. అల్లు అర్జున్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ పౌరాణిక చిత్రాన్ని నిర్మించనున్నట్టు సదరు చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇటీవల ప్రకటించారు. అమీర్‌ఖాన్ స్పీడ్ చూస్తుంటే.. దానికంటే ముందే.. 'మహాభారతం'లో బన్నీ అర్జునుడిగా పౌరాణిక పాత్రలో కనిపిస్తాడేమోనని పలువురు అభిప్రాయపడుతున్నారు. దక్షిణాదికి చెందిన అగ్ర నటుల్ని ఈ ప్రాజెక్టులో భాగస్వాముల్ని చేయాలని అమీర్ భావిస్తున్నారట. ఇందులోని వివిధ పాత్రలకు సౌత్ నుంచి మరికొందరు హీరోలను కూడాతీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి.



# ఎన్టీఆర్ సినిమాలో అతిథిగా?

వైవిధ్యమైన కథా చిత్రాలతో బాలీవుడ్‌లో ప్రతిభావంతురాలైన నాయికగా గుర్తింపును తెచ్చుకుంది శ్రద్ధాకపూర్. 'సాహో' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలైందీ భామ. తాజా సమాచారం ప్రకారం ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ కాంబోలో రూపొందుతున్న 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్) చిత్రంలో శ్రద్ధాకపూర్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు తెలిసింది. ఇటీవలే ఈ సినిమా షూట్‌లో ఎన్టీఆర్ జాయిన్ అయ్యారు. ఆయన్ని మునుపెన్నడూ చూడని విధంగా అత్యంత శక్తివంతమైన పాత్రలో ఆవిష్కరిస్తూ దర్శకుడు ప్రశాంత్‌నీల్ స్క్రిప్ట్ సిద్ధం చేశారని అంటున్నారు. ఈ సినిమా ద్వితీయార్ధంలో వచ్చే కీలకమైన పాత్ర కోసం చిత్ర బృందం శ్రద్ధాకపూర్‌ను సంప్రదించినట్లు తెలిసింది. తక్కువ నిడివి కలిగిన అతిథి పాత్రే అయినా కథను మలుపుతిప్పే విధంగా ఉంటుందని అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రవిబస్రూర్ స్వరకర్త. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.






# ఈ కాలయంత్రం ప్రయాణం ఏ కాలానికో?

బాలకృష్ణ 'ఆదిత్య 369' ఇటీవలే రీరిలీజై.. థియేటర్లలో ఓ రేంజ్‌లో సందడి చేసింది. దేశంలోనే తొలి టైమ్ ట్రావెల్ మూవీగా చరిత్ర సృష్టించిన సినిమా 'ఆదిత్య 369'. అందుకే.. ఈ సినిమా అంటే ప్రేక్షకులకు ఓ ప్రత్యేకమైన అభిమానం. దీనికి సీక్వెల్‌గా 'ఆదిత్య 999' ఉంటుందని కొన్నేళ్లుగా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. హీరో బాలకృష్ణ, దర్శకుడు సింగీతం శ్రీనివాసరావులు కూడా పలు సందర్భాల్లో 'ఆదిత్య 999' గురించి ప్రస్తావిస్తూ వచ్చారు. అయితే.. అది కార్యరూపం మాత్రం దాల్చలేదు. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు వయసును దృష్టిలో పెట్టుకొని.. ఓ దశలో ఆ సినిమాను బాలకృష్ణే డైరెక్ట్ చేయాలని భావించారు. ఈ సినిమా ద్వారానే తన తనయుడు మోక్షజ్ఞను టాలీవుడ్‌కి పరిచయం చేయాలని కూడా ఆయన అనుకున్నారు.

# నాన్నగారి ఇమేజ్ నటిగా నాకొక ఛాలెంజ్

'ఇందులో నా పాత్ర బోల్డ్‌గా బబ్లీగా ఉంటుంది. అలాగే హానెస్ట్ పర్సన్‌ని కూడా. నా ఒరిజినల్ క్యారెక్టర్‌కి దగ్గరగా ఉండే పాత్రను ఇందులో చేశాను. క్లారిటీ, విజన్ ఉన్న మంచి దర్శకుడు విజయ్. కథానుగుణంగా నా పాత్రను గొప్పగా డిజైన్ చేశారు.' అని కథానాయిక అదితి శంకర్ అన్నారు. ప్రఖ్యాత దర్శకుడు శంకర్ కుమార్తె అయిన అదితి.. 'భైరవం' చిత్రం ద్వారా కథానాయికగా తెలుగుతెరకు పరిచయం అవుతున్నారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌కి విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా అదితి శంకర్ సోమవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. 'గొప్ప దర్శకుడిగా మా నాన్న ఇమేజ్‌ని గౌరవంగా భావిస్తా. అలాగే నటిగా నాకది ఛాలెంజ్ కూడా.





# తెలుగు సంప్రదాయం ప్రతిబింబించే కథ

'ఎన్టీఆర్ ఘాట్ నాకు పుణ్యక్షేత్రం. ఎన్టీఆర్ అభిమానులకు ఇది శక్తినిచ్చే స్థలం. అలాంటి గొప్ప స్థానంలో ఎన్టీఆర్ ముని మనవడి సినిమా ప్రారంభోత్సవం జరగడం నాకెంతో ఆనందంగా ఉంది. ఇది ఒక మిసైల్ లాంచింగ్‌లా నాకనిపిస్తుంది. ఇది నా జీవితంలోనే మరపురాని ఘట్టం.' అని దర్శకుడు వైవీఎస్ చౌదరి అన్నారు. స్వర్గీయ మహానటుడు డా.ఎన్టీరామారావు ముని మనవడు, దివంగత హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ హీరో నందమూరి తారక రామారావు హీరోగా, వీణారావు హీరోయిన్‌గా తెరంగేట్రం చేస్తున్న చిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ ఘాట్ వద్ద వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఈసినిమా దర్శకుడు వైవీఎస్ చౌదరి పై విధంగా స్పందించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఈ సినిమాలోని తన పాత్ర కోసం మా యంగ్ ఎన్టీఆర్ కొన్ని రోజులుగా చాలా కష్టపడుతున్నారు.

# బిజెపి మండల పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక...

### జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజున బచ్చన్నపేట మండలం బిజెపి పూర్తి స్థాయి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బచ్చన్నపేట మండల బిజెపి కమిటీ... మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోగా... మండల ఉపాధ్యక్షులు కందుకూరి నవీన్ గౌడ్, రాపల్లి చక్రపాణి, దాసారం ప్రవీణ్, మాడెల్ పాటి రమేష్, మండల ప్రధాన కార్యదర్శిలు మిన్నలపురం జలంధర్, గద్దరాజు, సహాయ కార్యదర్శి లు రావుల శ్రీకాంత్ రెడ్డి, పసుల కమలాకర్, నడి గొట్టు చిరంజీవి, దుగ్యాని తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని... బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, బిజెపి అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి లు తెలిపారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కర్ల గణేష్. తదితరులు పాల్గొన్నారు. పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత

### ధాన్యం కేంద్రాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం

### రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం

### బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించాలని.. రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రైతులను గాలికి వదిలేసి.. అందాల పోటీ-లు నిర్వహిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగులను సమకూర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమంటూ ధ్వజమెత్తన్నారు. గత అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో తరుగు తీమయని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు పది కిలోలు తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి 3-4 రోజులు, మిల్లుల దగ్గర అన్‌లోడ్ చేయడానికి మరిన్ని రోజులు ఆలస్యం జరుగుతందని.. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేనద వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి రైతులు 10-10 రోజులు కొనుగోలు కేంద్రాల్లో వేచి చూడాల్సిన దుస్థితి ఎదురైందని.. ఈ ప్రభుత్వం మాటలు ఘనం చేతలు శూన్యం అంటూ విమర్శలు గుర్పించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల రోజుల తరబడి ఎండలో వేచి చూడడం వల్ల రైతులు పిట్టల్లా రాలిపోతున్నారన్నారు. మే 13న మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గగులోతు కిషన్ మృతి చెందారని, 15న జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జలపతి రెడ్డి చనిపోయారని తెలిపారు. ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చెర్లపాలెంలో హనుమండ్ల ప్రేమలత మృతి, ఏప్రిల్ 22న నెల్లికుదురు మండలం మదనతుర్తిలో బిర్రు వెంకన్న, 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో చింతకింది హనుమయ్య మృతి చెందారన్నారు. ధాన్యపు రాశులే సాక్షంగా.. కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ప్రభుత్వపు హత్యలేనన్నారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే హత్యలేనని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అందాల పోటీల మీద పోలీస్ కమాండ్ కంట్రోల్, జూబ్లీహిల్స్ ప్యాలస్‌లో రివ్యూలు పెడుతున్నారని.. సెక్రటేరియట్ ముఖం కూడా ముఖ్యమంత్రి చూడడం లేదని విమర్శించారు. రైతు సమస్యలపై ఎందుకు ముఖ్యమంత్రి రివ్యూ పెట్టడం లేదని ప్రశ్నించారు. ఫ్రబవరి నెలలో కట్టాల్సిన రైతు బీమా ప్రీమియం కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వివిధ జిల్లాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా జటప్రోలులో అకాల వర్షానికి తడవడంతో రైతులు రాస్తారోకో చేశారని.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు లేకపోవడంతో రైతులు సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై ధర్నా చేశారని చెప్పారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల మార్కెట్ యార్డు వద్ద వర్షాలకు వేలాది బస్తాల వరి, మొక్కజొన్న ధాన్యం తడిసిందని.. కాంటా జాప్యం, తరలింపు ఆలస్యాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎర్వ చింతల్‌లో తూకంలో మోసాలపై పీఏసీఎస్ నిర్వాహకులను రైతులు ఘోరావ్ చేసి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారని తెలిపారు. రైతులు ఎండకు ఎండి వానకు తడిచిపోతుంటే ఎందుకు ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని.. ప్యాలెస్‌లో అందాల పోటీ-లపై రివ్యూలా..ఝ మిమ్మల్ని నమ్మి ఓట్లు-వేసినా రైతులకు ఏమో మోసమా మండిపడ్డారు.

# అధీకృత డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి






### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. తక్కువ ధరకు ఆశపడి అనధికారిక డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. వ్యవసాయ సాగులో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విత్తన కేంద్రాలను ఏర్పాటు చేసి రాయితీ పై రైతులకు విత్తనాలను అందజేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద తెలంగాణ విత్తన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన కేంద్రాన్ని ప్రారంభించి 50 శాతం సబ్సిడీ పై పచ్చిరొట్టె ఎరువుల విత్తనాల పంపిణీని ప్రారంభించారు. మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కల్తీ విత్తనాలు కొని మోసపోకుండా తెలంగాణ విత్తన సంస్థ ద్వారా పంపిణీ చేసే విత్తనాలు కొనాలని చెప్పారు. వివిధ రకాల విత్తనాలు బ్లాక్ మార్కెట్లో అమ్మకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతుల బయోమెట్రిక్ హాజరు తీసుకుని విత్తనాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, రానున్న వ్యవసాయ సీజన్లో సన్న బియ్యం విత్తనాలు ఎక్కువగా అవసరం అవుతాయని, ఈ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని సన్న బియ్యం విత్తనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ధరకు ఆశపడి నిబంధనలు లేని, నాణ్యత ప్రమాణాలు లేని విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని కోరారు. తెలంగాణ విత్తన సంస్థ జారీ చేసిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, ప్రత్యేకించి పత్తికి సంబంధించి అనుమతులు లేని లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పత్తి విత్తనాల పాకెట్లు 901/- రూపాయలకు అమ్మడం జరుగుతున్నదని ,ఎవరైనా ఎక్కువ ధరకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 8977751452 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పాకెట్ పై తయారు చేసిన తేదీ, ఎక్స్ ఫైరీ తేదీ అన్నింటిని జాగ్రత్తగా గమనించాలని ,రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలని చెప్పారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లు తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలను మంగళవారం నుండి అమ్మడం ప్రారంభించడం జరిగిందని, మండల కేంద్రాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు .రైతులు సంబంధిత వ్యవసాయ అధికారి ద్వారా ఆన్లైన్లో అనుమతులు తీసుకోవాలని ఆమె చెప్పారు . జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ధాన్యాన్ని ఎప్పటికప్పుడే మిల్లులకు పంపించాలి





### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ నిర్వాహకులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు గుండ్లపల్లి మండలం చెరుకుపల్లి, కామేపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిఖ తనిఖీ చేసి ధాన్యం తేమశాతాన్ని, రికార్డుల నిర్వహణను, లారీల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .చెరుకుపల్లిలో రెండు లారీలు ధాన్యం లోడ్ చేసి పంపించేందుకు సిద్ధంగా ఉండగా మరో లారి ఖాళీగా ఉండడానికి గమనించారు. ఈ కొనుగోలు కేంద్రంలో ఆయా తేదీల వారిగా వచ్చిన ధాన్యం నమోదు చేసిన వివరాలు, తేమ శాతం నమోదు అన్నింటిని పరిశీలించారు. ప్రతిరోజు రెండు లారీలు మిల్లులకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు స్టేజి వన్ లారీ కాంట్రాక్టర్ తో మాట్లాడి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు లారీలు పంపించాలని చెప్పారు. రైస్ మిల్లులు దగ్గర్లోనే ఉన్నందున అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని పంపించాలని చెప్పారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలన్నారు.కామేపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రోజు ఒక లారీకి తగ్గకుండా ధాన్యాన్ని తీసుకువెళ్లాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

### అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రిసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రులు నిర్మాణం పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, వైద్య పరికారాలను వైద్యారోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలని సూచించారు. ప్రతీవారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేయాలని మంత్రి కోమటిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 14 మే 2025

పేజీలు : 8


## పేదల సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి



వార్త 8లో

# ఎన్ఎంఆర్ రికార్డుల పరిశీలన



వార్త 2లో




## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం

వార్త 8లో



## ఉద్యోగులకు స్థాన చలనంకై కసరత్తు

వార్త 8లో

## ప్రశాంతంగా ముగిసిన పాలీసెట్ పరీక్ష

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పాలిటెక్నిక్ (ఇంజనీరింగ్) కోర్సులలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన పాలీసెట్ పరీక్షలు ప్రశాంతంగా మంగళవారం రోజున ముగిసినవి అని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. వి. కృష్ణారావు ఏరియా కోఆర్డినేటర్ ఆర్ సారంగపాణి లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గజ్వేల్ బాయ్స్ హబ్ లోని పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించామని, ఈ పరీక్షలకు హాజరు కావలసిన 1195 మంది విద్యార్థులకు గాను , పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య1129 మాత్రమే హాజరైనారని, పరీక్షలకు హాజరైన శాతం పోలిస్తే, 94.47 శాతం మాత్రమే నని తెలిపారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలిసిన భీమా లక్ష్మణ్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమా లక్ష్మణ్ ముదిరాజ్, హైదరాబాదులో మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ ఈ సందర్భంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి పార్టీ మరియు ప్రభుత్వంలో మరింత ప్రా ధాన్యత కల్పించాల్సిన అవసరంపై సమ గ్రంగా చర్చించారు. ప్రత్యే కంగా రాబోయే కార్పొరేషన్లలో ముదిరాజ్ వర్గానికి పదవులు కల్పించేందుకు, వర్గ సంక్షేమాన్ని దృష్టిలో ఉం చుకుని సామాజిక న్యాయం జరిగేలా చూడాలని మంత్రిని కోరడం జరిగిందని బీమా లక్ష్మణ్ తెలిపారు. ఈ అంశంపై మంత్రి ఎంతో సానుకూలంగా స్పందించారని, ముదిరాజ్ సమాజానికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారని తెలుపుతూ, ఉమ్మడి వరం గల్ జిల్లా ఇన్‌చార్జ్‌గా, రాబోయే కార్పొరేషన్ చైర్మన్ పదవిలో భీమా లక్ష్మణ్ ముదిరాజ్ కి అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారని అన్నారు.





## చందానగర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించిన బిజెపి పార్టీ నేతలు

వార్త 8లో

# కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి . కష్టపడ్డ వారికి గుర్తింపు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**



తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వర్గ బేధాలు లేకుండా కలిసి సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ , నియోజకవర్గ పరిశీలకులు మహబూ బాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు టీ పీ సి సి శత్రువు రావు అన్నారు. మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరుగ్యారంటీ లతో పాటు రైతు లకు గిట్టుబాటు ధర , సన్న బియ్యం పంపిణీ బోనస్ లాంటి పథకాలను కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న ఎన్నికలే లక్ష్యంగా పనిచేసి తుంగతుర్తి గడ్డమీద మరో మారు మూడు రంగుల జెండాను ఎగురవేసి తమ సత్తా చూపించాలని వారు కోరారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారెంటీల ను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని వారు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో సోనియా, ప్రియాంక, రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అమలుచేసి దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరు రాం చారని వారన్నారు మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రైతు భరోసా, రైతు బోనస్, గృహలక్ష్మి పథకాలను అమలు చేశారని వారు అన్నారు. కార్యకర్తలు ఈ పథకాలను గ్రామాల్లో ప్రచారం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు తప్పక ఉంటుందని అని చెప్పారు. 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి కేసుల పాలై ఎన్నో దాడులకు గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పార్టీ ఎప్పుడు మర్చి పోదని వారన్నారు. కాబట్టి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎలాంటి నిరాశకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహకార వ్యవసాయ కమిషన్ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావతు జిమ్మి లాల్ నాయక్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయ రాములు, బైర బోయిన సైదులు, బైరబోయిన మహారాజు, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, ఆరు మండలాల ముఖ్య నాయకులు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న కొమ్మూరి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం కొత్త దొమ్మాట గ్రామంలో దుర్గమ్మ పెద్దమ్మ పెద్దిరాజు, ఉత్సవాలకు హాజరైన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప రెడ్డి మంగళవారం రోజున దుర్గమ్మ దేవాలయం దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మా ఆగంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, చేర్యాల, కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మాదేవుని శ్రీనివాస్, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, నాయకులు లక్ష్మీనారాయణ, రేకులపల్లి విజయలక్ష్మి, తాటికొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఆర్ రికార్డుల పరిశీలన

**మిర్యాలగూడ, మే 1 3అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎన్ఎంఆర్ ల రెగ్యులరైజెషన్ గురించి రికార్డులను మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ జే.శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. 1999లో సుమారు 9 మంది ఎన్ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయడంలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలు ఉన్నాయని, పరిశీలించి అనంతరం కార్మికుల రికార్డులు సక్రమంగా లేవని తెలిసిందన్నారు. రాష్ట్రంలో లే అవుట్ రెగ్యులరైజెషన్ స్కీంకు ఎప్రిల్ నెలలో స్పందన బాగుండటంతో పొడిగించడం జరిగిందని తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ పని తీరు బాగుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన పట్టణ పరిధి రాంనగర్ లో ఉన్న డంపింగ్ యార్డును ఆయన పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. డంపింగ్ యార్డులో వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయాలని, చెట్లు పెంచి ఆహ్లాదకరంగా ఉంచాలని కోరారు. యార్డుకు రోడ్డు నిర్మించాలని కోరారు. ప్రస్తుతమున్న డంపింగ్ యార్డు 6 ఎకరాల్లో విస్తరించి ఉన్నదని సరిపోవడం లేదని ఆయనకు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ వివరించారు. స్థల సేకరణ కోసం జిల్లా కలెక్టర్ కు నివేదించామని తెలిపారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, జెఎఓ కల్యాణి, శంకర్, షహబాజ్ ఉన్నారు.




# ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీత

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన సునీతను ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర అధ్యక్షురాలు చౌదరిగారి సాత్వికరెడ్డి గారి సూచనతో ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ కె. సునీతను ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. సునీత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంను అమలుకు ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తూ నా వంతు బాధ్యతగా సంస్థ బలోపేతంకై కృషి చేస్తానని అన్నారు.నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# విజయవంతంగా ముగిసిన (సిపిఐ)15 వ మండల మహాసభలు



- సామాజిక న్యాయమే ఊపిరిగా ముందుకు వెళ్తున్న పార్టీ సిపిఐ
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంక రెడ్డి
- కమ్యూనిస్టుల పోరాటంతోనే ఇందిరా గాంధీ భూసంస్కరణ చట్టం తీసుకువచ్చింది
- జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

అనేక పార్టీలు రాష్ట్రస్థాయిలో కొన్ని పార్టీలు జాతి స్థాయిలో రాజకీయాలు చేస్తే తమ పార్టీ ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదంతో నాటి నుండి నేటి వరకు ఉద్యమాలు కొనసాగిస్తూ సామాజిక న్యాయమే ఊపిరిగా వందల సంవత్సరాలుగా ముందుకు వెళుతున్న పార్టీ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో కామ్రేడ్ నారపాక కాశీరాం ప్రాంగణంలో మండల 15వ మహాసభలను నిర్వహించారు. ఈ మహాసభల ప్రారంభకులుగా పల్లా వెంకటరెడ్డి, ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో ముందుగా పార్టీ జెండాను అల్లా వెంకటరెడ్డి చేతులమీదుగా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు అనంతరం ఆపరేషన్ సింధూరులో ప్రాణాలు కోల్పోయిన సామాన్య ప్రజలు జవాన్లకు, పహాల్గాం దాడిలో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. అనంతరం మహాసభను ఉద్దేశించి పళ్ళ వెంక రెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద, ఫాసిస్టు బిజెపి అధికారంలో ఉండి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఈ దేశంలో అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న బీజేపీపై సిపిఐ అనేక పోరాటాలు చేస్తుందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందించి ఎరువులు, మందులలో సబ్సిడీలో ఇవ్వవలసిన కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తే చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో నెలల తరబడి రైతులు ధర్నాలు చేసి ప్రాణాలు విడిచారని ఆరోపించారు. 2014లో అనేక అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేకపోయిందని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ చేయలేని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలను గత పది సంవత్సరాల లో మాఫీ చేసిందని విమర్శించారు. నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి పార్టీకి రాజకీయ అవకాశవాదులైన చంద్రబాబు, నితీష్ కుమార్లు మద్దతునిచ్చి ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పార్టీ సిబిఐ, ఈడీలను తమ గుప్పిట్లో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ తమకు మద్దతుగా ఉన్న రాష్ట్రాలకు మాత్రమే నిధులను మంజూరు చేసి తమకు మద్దతు ఇవ్వని రాష్ట్రాలను పక్కకు పెడుతున్నాయని ఆరోపించారు. నేడు దేశంలో పార్లమెంటు సీట్లు పెంపకంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని జనాభా ప్రతిపాదికన కాకుండా పార్లమెంటు సీట్లను నిష్పత్తి ప్రకారం పెంచాలని కోరారు. ప్రపంచంలో అనేక దేశాలు అంతర్యుద్ధంతో దిగజారిపోయాయని నేడు పాకిస్తాన్ మతోన్మాదంతో భారతదేశంతో యుద్ధ వాతావరణం ఏర్పాటు చేసిందని ఇప్పుడు దేశం సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదరికం ఉన్నన్ని రోజులు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని పేదల పక్షాన పోరాటానికి నాయకులు సిద్ధం కావాలని పార్టీ కష్టనష్టాల్లో పార్టీ వెంట ఉన్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం భారతదేశంలో పుట్టిన కమ్యూనిస్టు పార్టీ నాటి నుంచి నేటి వరకు అనేక ప్రజా పోరాటాలు ఉద్యమాలలోనే ఉండి బలహీనుల వెంట ముందుకు నడిచిందని నాటి నుండి నేటి వరకు పార్టీతో ఉన్న ప్రతి ఒకరిని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. నాడు కమ్యూనిస్టుల పోరాటంతోనే ఇందిరా గాంధీ భూ సంస్కరణ చట్టం తీసుకు వచ్చిందని సామాజిక న్యాయం కష్టజీవులకు శ్రమకు తగ్గ ఫలితం అందించడమే లక్ష్యంగా పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో నీటి కోసం, భూమి కోసం జరిగిన పోరాటంలో పాలుపంచుకొని ఉద్యమాలు, పాదయాత్రలు, సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను ఏకం చేసిందని అన్నారు. జిల్లాలో ప్రపంచంలోనే అత్యధికంగా ఫ్లోరైడ్ ప్రాంతమైన మునుగోడుకో నీటిని అందించడం కోసం నాటి కమ్యూనిస్టులు డిండి ఎత్తిపోతల పథకాన్ని తీసుకురావాలని ప్రతిపాదించారని వారి దారిలోనే నేటి కమ్యూనిస్టు పార్టీ కూడా పాదయాత్రలు చేసిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కాలేశ్వరం ప్రాజెక్టుకే లక్ష కోట్లు ఖర్చు చేసిందని 4, కోట్ల దిండి ఎత్తిపోతల పథకం వివక్షత చూపడంతో నేడు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే రెండుసార్లు డిండి ఎత్తిపోతల పై ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అన్ని అనుమతుల నుంచి ఏదుల రిజర్వాయర్ నుంచి నీటి నీ తరలించేలా పథకాన్ని రూపొందించిందని అన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలైన ఎస్సీ వర్గీకరణ, బిసి కులగనున లాంటి కార్యక్రమాలను చేపట్టి సమస్యకు పరిష్కారం చూపిందని పేర్కొన్నారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి ప్రజాప్రతినిధులుగా గుర్తింపు పొంది పార్టీ బలాన్ని నిరూపించేలా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించి టిఆర్ఎస్ పార్టీని గెలిపించడంతోనే కమ్యూనిస్టు పార్టీ బలం ఏంటో తెలిసిందని అదే స్ఫూర్తితో నాయకులు ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిఫణి అంజాచారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శులు ఊరు పక్క వెంకటయ్య, నేతల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుడిగపాక జగన్, మండల కార్యవర్గ సభ్యులు పల్లె సైదయ్య, దండిగా వెంకటయ్య, కోరే సత్తయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులను పారదర్శకంగా సెలెక్ట్ చేయాలి



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ దేవికి దేవి, ఇందిరమ్మ హౌసింగ్ డిప్యూటీ ఈఈ శంకర్ లతో కలిసి అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లకు చెందిన రికార్డులను పరిశీలించారు. నంగునూరు మండల వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం కింద ఎన్ని దరఖాస్తులు స్వీకరించారని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. తనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. . కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మప్ప, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ మౌనిక అగ్రికల్చర్ ఆఫీసర్ గీత, ఎంపీ ఓ ప్రభాకర్ రావ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తి ధ్వంసం

## రోడ్డుని ఆక్రమించి ధ్వంసం చేసిన వ్యక్తికి నోటీసులు

## ప్రహరీ గోడ కట్టడంపై గ్రామస్తులు ఆగ్రహం

**అక్షిత న్యూస్ అనంతగిరి**


సూర్యాపేట జిల్లా అనంతగిరిమండల పరిధిలోని యసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండ ఐదో వార్డు లో ఐదు లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి రోడ్డుని ధ్వంసం చేసి ప్రహరీ గోడ కట్టేందుకు పనులు చేపట్టాడు.ఇట్టి విషయంపై స్థానికులు సదురు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గ్రామ కార్యదర్శి రోడ్డుని ఆక్రమించి ధ్వంసం చేసిన వ్యక్తికి నోటీసులు అందజేశారు.ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడమే కాక నోటీసులు అందజేసినందుకు కార్యదర్శిపైన కబ్జాదారుడు వాదనకు దిగినట్లు సమాచారం.నిత్యం ప్రజలు సంచరించే రోడ్డుని ఆక్రమించి ప్రహరీ గోడ కట్టడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పట్ల ఉన్నత అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



# డైరెక్టర్ శివరాంరెడ్డిని సన్మానించిన భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మూఢనమ్మకాలను సమాజంలో నుండి నిర్మూలించి, దూరం చేయటానికితెలంగాణ సంస్కృతిక శాఖ వారి సహకారంతో హైదరాబాద్ రవీంద్రభారతిలో ,,నిశీధి నిర్ణయం,, నాటకం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించిన శివరామిరెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. 1950 దశకంలో తెలంగాణ రాష్ట్రంలోనే కాక యావత్ భారతదేశం లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు గూడు కట్టుకుని ఉండేవిఅందులో భాగంగానే గద్వాల్ యూపీలోని భాగంలో రంగస్థలం నటుడు డైరెక్టర్ ఆశ్చిరచ కోతాల నాటకం ద్వారా గద్వాల్ ఏరియాలో మూఢనమ్మకాలను దూరం చేయటానికి ప్రయత్నించారు.ఆశ్చర్చ కోతల,, తెలుగులోకి అనువదించి ఉన్న శ్యామ్ ద్వారా సేకరించి కరీంనగర్ గుండుపల్లి శివరాం రెడ్డి ఎం.పీ.ఏ. ఎన్ ఎస్ డి , నిశీది నిర్ణయం,, పేరుతో నాటక రంగం ద్వారా తెలంగాణ సమాజం ముఖ్యంగా పల్లె ప్రాంతాలు కొన్ని మూఢనమ్మకాలు పట్టణ కాలనీ వారి కూడా మూడ నమ్మకాలను దూరం చేయటానికి ప్రయత్నం చేశారు. నాటకం ద్వారా మూఢనమ్మకాలు ఎంత ఘోరంగా ప్రాణాలు తీస్తాయో సమాజంను పట్టిపీడిస్తూ గందరగోళం సృష్టిస్తాయో పగలు ప్రతీకారాలు మోసం స్వార్థం మంచి స్నేహాలను కూడా చెడగొట్టే మూఢనమ్మకాలను సమాజం నుండి దూరం చేయటానికి నాటక ప్రదర్శన చేయాలని సంకల్పించి 10 రంగస్థలం నాటకాలుకళ్లకు కట్టినట్టు ప్రదర్శించడం జరిగింది. కరీంనగర్ గుండుపల్లి శివరామిరెడ్డి బేరి రామచందర్ యాదవ్ సహాయ సహకారాలతో ముఖ్య కూడలి హైదరాబాద్ నడిబొడ్డిలో ఉన్న రవీంద్ర భారతి లో,, నిశిది నిర్ణయం,, నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది దీని ముఖ్య ఉద్దేశం నిషేధి అంటే మూఢనమ్మకాన్ని నిషేధించడం జనాల్లో ఉన్న మూఢనమ్మకాలను కూకటి వేళ్ళతో పెకిలించి తీసివేయాలని ఈ నాటకం యొక్క ముఖ్య ఉద్దేశం ముఖ్యంగా తెలంగాణ పల్లె ల్లో మూఢనమ్మకాలకు బలి అవుతున్న ప్రజలు కోకొల్లలు పేద ప్రజలు మూఢనమ్మకాలతో భీతిల్లి భయాందోళనలో కూరు కొని బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. మొత్తం గ్రామాలకు గ్రామాలే ఖాళీ చేసిన ఉదాహరణలు ఉన్నాయి ముఖ్యంగా దెయ్యాలు భూతాలు మరియు ప్రే తపిశాచి లు బహణమతి అనేక అనేక మూఢనమ్మకాలను దృష్టిలో పెట్టుకొని పల్లేలుకష్టాల పాలవడం మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం. జి శివరామిరెడ్డి తన ప్రయత్నంలో భాగంగా హైదరాబాద్ సిటీలోని కొంతమంది పెద్దల ద్వారా మరియు భేరీ రామ్ చందర్ యాదవ్ కళాలను కళాకారులను ఎప్పుడు గౌరవిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వీధి నాటకాలను కళాకారులను గౌరవిస్తూ వాళ్లకు సహకారాలు అందిస్తున్నాం సహాయ సహకారాల,తో రంగస్థలం నాటకం ద్వారా మూఢనమ్మకాలు దూరం చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు ఈ నాటకమును వేరే వేరే ప్రాంతాల్లో కళ్లకు కట్టినట్టు పదిసార్లు ప్రదర్శించడం జరిగింది. నిశీధి నిర్ణయం నాటకం ద్వారా ప్రజలు తెలివి తెచ్చుకుని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ఈ నాటకం ద్వారా తెలపడం జరిగింది ఎన్నో అవార్డులు పొంది సింగిడి అవార్డు పొందిన శివరామిరెడ్డి అనువాదం చేసిన శ్యామ్ రాజన్న పుల్లయ్య లక్ష్మణ్ రాజారావు కరుణ సత్యభామ జయవర్ధన్ మోహన్ హేమ లక్ష్మణ్ మనోహర్ శ్రీకాంత్ హర్ష ఆర్ శేఖర్ సాయంతో ఈ నాటకాన్ని ప్రదర్శించటానికి సిద్ధంగా ఉన్నారని ఎవరైనా పెద్దలు దీన్ని ప్రోత్సహించి పిలిపించుకుంటే నాటక ప్రదర్శన నిషేధి నిర్ణయం ప్రదర్శిస్తామని తెలియజేయడం జరిగింది ప్రజలు కూడా తెలివిగా మూఢనమ్మకాలను నమ్మకుండా మోస జాతకాలు మోసపూరితమైన మనుషుల ద్వారా దూరంగా ఉండి ఇల్లును పాడుచేసుకోకుండా ఇల్లుగుల్ల చేసుకోకుండా జాగ్రత్త పడుతూ సమాజంలోని వారందరిని కూడా చైతన్య పరుస్తూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని శివరామిరెడ్డి కోరడం జరిగింది ఈ విషయంలో పల్లె ప్రాంతంలోనే పుట్టిన తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ సందేశం ఇస్తూ మాట్లాడారు ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లోనూ పట్టణాల్లోనూ పేద ప్రజలనుకాలనీలో మూడ నమ్మకాల ద్వారా భాణమతి చెడిది ఏవో ఏవో మూఢనమ్మకాలను దూరం పెట్టి సుఖ సంతోషంతో బ్రతికి....జన జీవనాలకు చెప్పాలని కోరడం జరిగింది . నాటక రంగ డైరెక్టర్ రంగస్థలం జి రాము శివరామిరెడ్డి నాటక బృందం లోని సభ్యులను సత్యభామ పాత్ర దారిణి ఆయిన కరుణ అందరికీ కూడా అభినందిస్తూ మెచ్చుకోవడం జరిగింది ఇదేవిధంగా ఇంతకుముందు కూడా ప్రజల సహాయం కొరకు మూఢనమ్మకాలు దూరం చేయటం కొరకు రంగస్థలం నాటకం ప్రదర్శించండి. రాము గారు ప్రజలు వేనోళ్ళ పొగడ బడి అభివృద్ధి చెందాలని బేరి రామచంద్ర యాదవ్ కోరడం జరిగింది.









# ప్రతి బస్తి కాలనీలలో అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి.. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 68.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళ వారం రోజున కాలనీ వాసులు మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని



అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు కైలాష్ సింగ్,సుమన్,శ్రీకాంత్ రెడ్డి,బాబ్లీ సింగ్, గోపాల్ ,గణేష్ సింగ్, రంజిత్ సింగ్, విశాల్, విక్కీ,శంకేష్,శ్రీను,కిషోర్ సింగ్, బీరేందర్ సింగ్, నిరంజన్ గౌడ్, ప్రవీణ్, సతీష్ వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో ప్రభుత్వ ధాన్యం అవకతవకలు జరిగిన కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలం కిష్టంపేట కు చెందిన శ్రీనివాస రైస్ మిల్లు కు సివిల్ సప్లయ్ అధికారులు 2022-23బీ 2023-24 సంవత్సరాలకు సిఎంఆర్ గురించి అప్పగించి ధాన్యం మిల్లింగ్ లో అవకతవకలు జరిగి నాయని, సంబంధిత అధికారులు పరిశీలన చేయగా మొత్తం 18, 513 క్వింటాల్, %=o%.4,57,93, 542/- విలువైన ధాన్యం మిల్లింగ్ లో అక్రమాలు జరిగి నాయని తగు చర్యల గురించి జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ బి.ప్రవీణ్ పిర్యాదు ఇవ్వగా, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి మిల్లు యజమానులైన ఆకుల ప్రతాప్, ఆకుల శ్రీనివాస్ ఆకుల కృష్ణ లను అరెస్ట్ చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని చేర్యాల సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు పరిశోధన కొనసాగుతుందన్నారు.

# రవీంద్ర భారతి విద్యార్థులను అభినందించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్





**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

పదవ తరగతి ఫలితాలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన రవీంద్ర భారతి విద్యార్థులను దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలు వెలువడిన నేపథ్యంలో దేవరకొండ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు.ఇది విద్యార్థుల కృషి, వారి తల్లిదండ్రుల అంకితభావం, అలాగే ఉపాధ్యాయుల మార్గనిర్దేశక శ్రద్ధకు ఫలితమని అన్నారు.విజయాన్ని సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆశించారు.రాష్ట్ర విద్యా రంగంలో దేవరకొండ మండలాన్ని ముందుకు తీసుకెళ్లేలా మన విద్యార్థుల ప్రతిభ సహాయపడుతుందన్నారు.రవీంద్ర భారతి విద్యాలయం లాంటి పాఠశాలలు దేశానికి ఉత్తమ పౌరులను అందించేందుకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందించడంతో పాటు, వారిని ప్రత్యేకంగా గౌరవించి భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాల నుంచి ప్రొఫెషనల్ రంగాల వరకూ విద్యార్థులు ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరి కృష్ణ, పాఠశాల చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ లెంకల లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుందూరు వెంకటరెడ్డి,పాఠశాల ఇంచార్జ్ గంటోజు రామకృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు యండి.సుహానాలీ,జమి రోద్దిన్, విద్యార్థుల పాల్గొన్నారు.

# వడ దెబ్బకు గురై చిన్న ముత్తయ్య ఆకస్మిక మృతి

## తోపుచర్లలో విషాదఛాయలు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :**

మండుతున్న ఎండల కారణంగా వడదెబ్బకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మాడ్గులపల్లి మండలంలో చోటుచేసుకుంది. తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు చిన్న ముత్తయ్య(65) సోమవారం ఎండలో వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వచ్చి వడ దెబ్బకు గురైయ్యాడు. ఒక్కసారిగా అస్వస్థకు గురై ఆకస్మిక మృతి చెందాడు. మంగళవారం చిన్న ముత్తయ్య మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్, ఎంపిపి తాజా మాజీ కో అప్షన్ మెంబర్ షేక్ మౌలాలి,లతో పాటు తోపుచర్ల భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వల్లెపు వీరన్న, నాయకులు చింతమళ్ళ ఆనంద్ కుమార్, బొప్పని శ్రీనివాస్,వల్లపుదాసు ధనయ్య, రవి,ప్రభాకర్, సోమయ్య, వెంకన్న, తదితరులు సందర్శించి నివాళ్ళుర్పించారు. అనంతరం మృతుని భార్య వల్లపుదాసు ఎలీషమ్మ, కుమారులు వల్లపుదాసు సుధాకర్, దయాకర్, అల్లుడు పుట్టల శాంతికుమార్ లను పరామర్శించారు. అందరితో ఆప్యాయంగా కలిసి మెలిసి ఉండే చిన్న ముత్తయ్య ఆకస్మిక మృతితో తోపుచర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.వడ దెబ్బ కారణంగా మృతి చెందిన చిన్న ముత్తయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని పలువురు కోరారు.





# సమాజ చైతన్యమే యువత లక్ష్యం కావాలి

### ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉద్ఘాటన



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

సమాజ చైతన్యమే యువతకు లక్ష్యం కావాలని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉద్ఘాటించారు . ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో కరపత్రాలు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..... ఇటీవల కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై సమాజానికి కంటకులుగా మారుతున్నారని ఇది అంత శ్రేయస్కరం కాదని అందువల్ల అఖిల భారత యువజన సమాఖ్య సభ్యులు దేశ సమైక్యతకు సమగ్రతకు అంకితమై సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని తద్వారా యువత పెడదారి పట్టకుండా చూడొచ్చని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో దేశంలో ఉగ్రవాదాన్ని అణచి వేసేందుకు హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్కు బౌద్ధ మతాలు అన్ని ఏకతాటి పైకి వచ్చి భారత్ మాతాకీ జై అనే ఒక చైతన్యవంతమైన నినాదం ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని, ఇది భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని దేశంలో కుల మత తత్వాలకు స్వస్తి పలికే యువత సమాజం నుంచి ఉద్భవించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికే భరత్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పరికె వివేక్,రాము ఉన్నారు.

# మండలం నుండి పోటికి దిగిన ముడికే పర్శారాములు.

**నంగునూర్ అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం నుండి నర్మెట్ట గ్రామానికి చెందిన ముడికే పర్శా రాములు సిద్దిపేటలో శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ కు నంగునూర్ మండలము నుండి మండల డైరెక్టర్ గా ఈరోజు శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ లో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ముడికె పర్శరాములు మాట్లాడుతూ ఈనెల 17న ఎలక్షన్లు నిర్వహిస్తున్నారు. మండలంలోని యాదవులందరూ కూడా తనకు ఓటు వేసి సపోర్ట్ చేయాలన్నారు. మండల యాదవులకు నా వంతు బాధ్యత నెరవేరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కేంద్రాల పర్యవేక్షణ...!

### సజావుగా కొనుగోలు...!!

### కలెక్టర్ నిరంతర సమీక్షలు, పర్యవేక్షణ లతో కొనుగోలు లో గణనీయమైన వృద్ధి...!!!

### జిల్లా స్థాయి అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్ లు , నిరంతరం సమీక్షలు జరిపి సజావుగా కొనుగోలు జరిగేలా ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్...!!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు...(నేడు )మంగళవారం కూడా ఉదయాన్నే... కొనుగోలు కేంద్రాలకు



చేరుకొని... కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేసి... తేమ శాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతంగా కొనుగోలు జరిపి... ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తున్న జిల్లా స్థాయి అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్ లు తదితరులు... అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నపుడు... కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా సదరు అధికారులు వివరిస్తున్నారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు జరగడం వల్ల రైతులకు వేగవంతం గా డబ్బులు చెల్లింపు చేస్తున్నామని... కేంద్రానికి వచ్చే ప్రతీ గింజ కొనడం పూర్తి అయ్యే వరకు అధికారులు అప్రమత్తం గా ఉండి.. జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేలా చూడాలని కలెక్టర్ నిరంతరం సమీక్షలతో ఆదేశిస్తున్నారు. కాగా ఇప్పటివరకు మొత్తం 23175 మంది రైతుల నుండి సన్నధాన్యం 16603 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం 98804.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 209.96 కోట్ల రూపాయలను రైతుల ఖాతా లోకి జమ చేయడం జరిగిందని...2022-23 సంవత్సరం లో రబీ సీజన్ కి చూసుకుంటే ఈతేదీ నాటికి నాటికి..58476.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా..., 2023-24 సంవత్సరంలో..102634.600 మెట్రిక్ టన్నులు,2024-25 సంవత్సరం లో ఇప్పటివరకు చూసుకుంటే గణనీయం గా 115541.920 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు.. ఇంకా తేమ శాతం రాని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని.... వాటికి సంబందించిన కొనుగోలు ప్రక్రియ కూడా పూర్తి అయితే కొనుగోలు లో మరింత వృద్ధి నమోదు అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.

# వెరిఫికేషన్ వేగంగా జరగాలి...!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం కు సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, హౌసింగ్ పీడీ,బీసీ,ఎస్సీ సంక్షేమ అధికారులు,ఎస్సీ కార్పొరేషన్,ఎల్ డి ఎమ్, అన్ని మండలాల ఎంపీడీవోలు, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను చేస్తున్న అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల కి సంబందించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ మండలాల వారీగా ఎంత మేరకు జరిగిందని..క్షుణ్ణం గా వివరాలు అడిగారు. అలాగే వెరిఫికేషన్ అయిన వాటిలో..ఎన్ని దరఖాస్తు లను ఆన్లైన్ లో నమోదు చేసారని అడిగి... త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం కి సంబందించి కలెక్టర్ మాట్లాడుతూ... బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబందించి వచ్చిన దరఖాస్తు లలో...ఎంత మందివి సిబిల్ స్కోర్ చెక్ చేసారు... ఇంకా ఎంత మందివి చేయాలి..సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి...అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

# 23 సినిమా పోస్టర్ లాంచ్

### -ఈనెల 16వ తేదీన రిలీజ్ అవుతున్న 23 సినిమా పోస్టర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఏ ఆర్ ఏసీపీ నీరటి నరసయ్య.ఊరేగింపు అనేక సినిమాలు నిర్మించిన నిర్మాత మరియు నటులు ప్రముఖ వ్యాపారవేత ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి ఖమ్మం జిల్లా విజయ డైరీ డైరెక్టర్ మురళి హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మట్టే గురుమూర్తి ఎన్ 7 స్టూడియో అధినేత జానీ ఆవిష్కరించినారు.ఈ సినిమాలో ఖమ్మం కొనిజర్లకు చెందిన ప్రముఖ గాయకులు జాన్ ఫోక్ సాంగ్ పడటం జరిగింది.ఈ సినిమాని చూసి ఆదరించవలసిందిగా ఏసిపి నాగబత్తిని రవి డిడి మురళి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కళాకారులు మిమిక్రీ సుధాకర్ ప్రముఖ గాయకులు జాన్ పాగి వెంకన్న నకిరేకంటి వెంకటేశ్వర్లు పరకాల అజయ్ ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఏలూరులో శ్రీశ్రీ కళావేదిక ప్రతిభాపురస్కారం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్య మూర్తికి శ్రీ శ్రీ కళావేదిక ప్రతిభాపురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని డాక్టర్ దివ్యమూర్తి ఏలూరులోని మహాలక్ష్మి గోపాల స్వామి కళ్యాణ మండపంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తి మండ ప్రతాప్ కుమార్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. డాక్టర్ దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి ఈ పురస్కారం ఇస్తున్నట్లు కత్తి మండ ప్రతాప్ కుమార్ తెలిపారు.తదనంతరం అతను డాక్టర్ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు.ఇప్పటి వరకు 61 అవార్డులు వచ్చాయని 106 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో కొల్లి రమాదేవి జి.ఈశ్వరి భూషణం డాక్టర్ టి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం వన్ టౌన్ కరుణాకర్ కి దూదేకుల సంఘం తరపున శుభాకాంక్షలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం వన్ టౌన్ సిఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల కరుణాకర్ ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్రా నూర్ బాషా / దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘము రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా ఉపాధ్యక్షులు షేక్ లాల్ జాన్ పాషా ప్రధాన కార్యదర్శి షేక్. రహీమ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రహీమ్ పాషా ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ రసూల్ మరియు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

## వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్, అక్షిత బ్యూరో:

పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్బంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని.ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.






# ప్రజాసేవకే ఈ జీవితం

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



వరంగల్, అక్షిత బ్యూరో:

ప్రజా సేవ చేసేందుకే ఈ జీవితం అంకితం చేశామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు .మంగళవారం వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన కొండా మురళి. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని వరంగల్ క్యాంప్ కార్యాలయంలో, హనుమకొండ రాంనగర్ లో అందుబాటులో ఉన్న,లేకున్నా తన సిబ్బంది ఎల్లవేళలా ఉంటారని తెలిపారు.

# సిపిఐ లో పలువురి చేరిక

## కూనమనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రజల వాణిని వినిపించే ప్రజా గొంతుకైనందున ఆకర్షితులై సిపిఐ పార్టీలో చేరిక..

రామన్నపేట అక్షిత ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన తెలుసూరి మల్లేశం, కూనూరు కబీర్ దాస్ నీ, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ చేతుల మీదుగా సిపిఐ పార్టీ కండువా కప్పిఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో నిత్యం ప్రజల పక్షాన ప్రజా గొంతుకై నినదిస్తున్న కూనమనేని సాంబశివరావు మాటలకు ఆకర్షితులై పార్టీలో పలువురు చేరుతున్నారని భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని నిత్యం పేదల పక్షాన ఎర్రజెండా ప్రజా సమస్యలపై పోరాడుతుందని నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్,భగవంత, రచ్చ యాదగిరి, కళ్లెం యాదగిరి, ఊట్కూరి కృష్ణ, పర్సా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..




# సహాయ కార్యదర్శిగా సూరేపల్లి సూర్యనారాయణ

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం చిట్యాల మండల కమిటీ ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. సహాయ కార్యదర్శిగా ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధి సూరేపల్లి సూర్యనారాయణ ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన సంఘం స్థానిక యూనియన్ సభ్యులకు, జిల్లా కమిటీ బాధ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం తరపున జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని అన్నారు. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



# జిల్లా ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చెన్నకేశవర్

రామన్నపేట అక్షిత ప్రతినిధి

జిల్లా ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా రామన్నపేటకు చెందిన షుటూరియో స్టైల్ అకాడమీ జిల్లా ఉపాధ్యక్షులు అప్పం చెన్నకేశర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సమావేశంలో ఈ మేరకు ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా చెన్నకేశవరు మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి కరాటే ఫీల్డ్ లో ఉంటూ విద్యార్థినీ విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు, నేటి యువత ఇలాంటి యుద్ధ క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలని, ముఖ్యంగా విద్యార్థినిలు, ఆడపిల్లలు ఈ యుద్ధ క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించి సమాజంలో జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం

-మామిడాల శివ కుమార్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలోని సమర్థనం దివ్యంగుల సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన మూడు నెలల ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని విద్యావేత్త డా. మామిడాల శివ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం అని కంప్యూటర్ శిక్షణతో ఉద్యోగాలలో రాణించ వచ్చని అన్నారు. కంప్యూటర్ స్కిల్స్ ఉంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న నిర్వాహకులను మరియు సమర్థనం దివ్యంగుల సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా సమర్థనం రాష్ట్ర కో ఆర్డినేటర్ నలువు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ధ్యేయంగా శిక్షణ కొనసాగుతుందని సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. 25 మంది మహిళలకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కోర్సులో చేరిన వారికి బ్యాగ్, మెటీరియల్, నోట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వర్సటైల్ ఐటీ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోడిరెక్క ఉమా శంకర్, కమ్యూనికేషన్ స్కిల్స్ బోధకులు రచ్చ సతీష్ మోహన్ ట్రైనర్ కల్లెపు అఖిల తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి

సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు

మిర్యాలగూడ, మే 13 అక్షిత ప్రతినిధి :

సిపిఐ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పట్ల అనునిత్యం పనిచేస్తూ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గారపల్లి గ్రామంలో చింతమల్ల రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకతీతంగా ఏమి లేని నిరుపేదలకు ఎంపిక చేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి ఎద్దడి రాకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు గతంలో లాగా ఊరు బయట పశువుల కోసం తొట్లు కట్టించి పశువుల దాహం తీరే విధంగా చూడాలని వారన్నారు. సమావేశంలో సిపిఐ మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, లింగంపల్లి సైదమ్మ, వెంకటయ్య, మచ్చ శైలజ, చింతమల సుశీల, సలికంటి సైదమ్మ, మల్లమ్మ, మంద లింగయ్య, ఎం.సైదులు పాల్గొన్నారు. నూతన కార్యదర్శిగా లింగంపల్లి సైదమ్మ, సహాయ కార్యదర్శిగా చింతమల సుశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అనారోగ్యంతో తాపీ మేస్త్రి మృతి

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామానికి చెందిన గదరాజు లాజర్ ( రామయ్య)64 అనే తాపీమేస్త్రి (కార్మికుడు)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మంగళవారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కార్మిక సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు లాజర్ (రామయ్య) భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడికి భార్య, ఓ కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఉద్యోగులకు స్థాన చలనంకై కసరత్తు

మిర్యాలగూడ, మే 13 అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర విద్యుత్ సంస్థలు అయిన టీజీసిపిడీసీఎల్, జెన్కో, ట్రాన్స్ కో, విద్యుత్ ఆదాయ (ఇఆర్ఓ) శాఖలలో ఉన్నత అధికారుల నుండి దిగువ స్థాయి ఉద్యోగులకు త్వరలో స్థాన చలనంకై కసరత్తు సాగుతుంది. ఇందులో భాగంగా మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో సూపరింటెండింగ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఫోర్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్, అసిస్టెంట్ లైన్ మెన్, ఆర్టిసన్ కార్మికులు, ఇఆర్ఓ, ఎఇఆర్, అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్ కింది స్థాయి ఉద్యోగులు బదిలీ కానున్నారని తెలిసింది. గత పది సంవత్సరాలుగా బదిలీ కాకుండా ఒకే సర్కిల్, డివిజన్ లో కొనసాగుతున్న ఉద్యోగులు, కార్మికులు, అధికారులను దృష్టిలో పెట్టుకుని బదిలీల ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలిసింది. అనేక మంది అధికారులు, ఉద్యోగులు,



కార్మికులు అనేక సంవత్సరాలుగా పదోన్నతులు పొందిన అదే డివిజన్ లో తిష్ట వేసి ఉంటున్నారన్న నెపంతో బదిలీలు చేస్తున్నారని తెలిసింది. బదిలీలు జరుగుతాయని తెలుసుకున్న కొంతమంది ఆందోళనకు గురవుతున్నారు. మరికొంత మంది మంచి నిర్ణయమంటున్నారు.

# ఏరియా ఆస్పత్రిలో ఊయల





మిర్యాలగూడ, మే 13 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని ప్రసూతి విభాగంలో ఊయల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత మాట్లాడుతూ తల్లిదండ్రులకు భారంగా పెంచ లేని స్థితి అనిపించిన శిశువులను అనారోగ్యం కారణంగా జన్మించిన శిశువులను అలాగే శిశువులకు జన్మనిచ్చి సమాజానికి భయపడి జన్మనిచ్చిన శిశువులను ఎక్కడో చెత్తకుప్పలో కాలువల్లోనూ పడేస్తూ ఎన్నో శిశు మరణాలకు కారణాలు అవుతున్న సమయంలో అటువంటి అనర్ధాలు జరగకుండా ఆపడమే ఊయల కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. శిశువులను ఉయ్యాలలో వేయడం వలన శిశువులను జిల్లా పరిధిలో గల శిశుగృహకు పంపించి శిశువు ఆలనా పాలనను చూసుకోవడం జరుగుతున్న దన్నారు. అలాగే ఎవరికైనా పిల్లలు దత్తత కావాలనుకుంటే తల్లిదండ్రులకు లీగల్ గా చట్టపరమైన దత్తత ఇవ్వడం జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసేలా అందరూ కృషిచేయాలని వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సమరత్ శ్రీనివాస్, చైల్డ్ ప్రొటక్షన్ కమిటీ చైర్మెన్ చింత కృష్ణయ్య, లీగల్ అడ్వైజర్ వెంకన్న, సోషల్ వర్కర్ రమణి, శిశు గృహ మేనేజర్ దుర్గా, సూపర్ వైజర్స్ ఎం.లీలాకుమారి కె.నాగమణి, నజీమబేగం మహమ్మద్ సిహెచ్.పద్మ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

# చందానగర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించిన బిజెపి పార్టీ నేతలు

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

చందానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్న సీనియర్ సిటిజన్స్ ,మహిళల అభ్యర్థన మేరకు ఈరోజు పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తీర్చాలని ఉన్నతాధికారులను కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్, టి.ఎ.సి సభ్యులు బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చందానగర్ లో ఉంటున్నటువంటి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎన్నో సంవత్సరాలుగా సరైన వసతులు లేక స్థానిక ప్రజలు ,సీనియర్ సిటిజన్స్ అనేక విధాలుగా ఇబ్బందులు పడడమే కాకుండా పార్కింగ్ సమస్య అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని రవి కుమార్ యాదవ్ తెలిపారు . ఈ విషయంపై స్థానిక పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి ఆయన ద్వారా సంబంధిత అధికారులకు కార్యాలయ మార్పుకు సంబంధించిన విషయం పై చర్చించి పై అధికారులకు లెటర్ ద్వారా ఆదేశాలు జారీ చేపించామని తెలుపుతూ ఈ కార్యాలన్నీ వెంటనే ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతానికి లేదా ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ పై అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరుతూ అవసరమైతే ఎంపీ తో ఉన్నతాధికారులతో మాట్లాడి మా యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉండాలని పోస్ట్ మాస్టర్ వెంకటేష్ గౌడ్ ను కోరుతూ వినతి పత్రం అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ ,వెంకటేష్,కృష్ణమూర్తి, పాల్గొన్నారు.